సోమవారం | ఏప్రిల్ 5 | 2010
10 సాక్షి 24/7
శ్రీపాల్ శ్రీనివాసులు నెల్లూరు

స్థానికం

ప్రయో'జన' సమాచారం

భూ పంపిణీ కోరుతూ రేపు వికలాంగుల ధర్నా

నెల్లూరు (శ్రీదేవి), సూర్యడెస్క్: అర్హులైన వికలాంగులకు భూమి పంపిణీ చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ బర్నన పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గూడూరు వెంకటరమణయ్య, వి.రమణనాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూమి పంపిణీలో వికలాంగులకు పదికరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులో ఉందని తెలిపారు. అయినా ఇప్పటివరకు జరిగిన భూ పంపిణీలో ఏ ఒక్క వికలాంగుడికీ సేదిత రుపు ఎకరా భూమి కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. దీనికి నిరసనగా ఉదయం 9 గంటలకు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

రేపు హెల్త్ వర్కర్స్ యూనియన్ ధర్నా

నెల్లూరు(బాలాజీనగర్), సూర్యడెస్క్: ఆశ కార్యకర్తలకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏపీ వాలంటరీ హెల్త్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.లక్ష్మి, ఎస్.కె. రెహానాబేగం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలందరూ పాల్గొనాలని వారు కోరారు.

అద్వైత అంతర్జాతీయ విద్యా విధానంతో ప్రయోజనాలు

నెల్లూరు (వెస్టర్లేట్), సూర్యడెస్క్: అద్వైత అంతర్జాతీయ విద్యా విధానం వల్ల ప్రయోజనాలు అధికంగా ఉన్నాయని యూనివర్సల్ జీనియస్ సొసైటీ అధ్యక్షుడు ఎం.సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. సిడ్ ఫౌండ్లా విధానంతో ఒక ప్రాంతాన్ని సంపూర్ణ అక్షరాస్యత ప్రాంతంగా తీర్చి దిద్దవచ్చన్నారు. జిల్లాలో ఏదో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఆ ప్రాంతాన్ని సంపూర్ణ అక్షరాస్యత సాధించేలా కృషి చేస్తామన్నారు. యూనివర్సల్ జీనియస్ సొసైటీలో పనిచేయడానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు నగరంలోని ఉత్తమ గ్రాఫిక్స్‌లో సంప్రదించాలని కోరారు.

స్పందన ఫౌండేషన్ కొత్త కార్యవర్గం ఏర్పాటు

కొత్తగా ఎన్నికైన స్పందన ఫౌండేషన్ కమిటీ కార్యవర్గం

నెల్లూరు (శ్రీదేవి), సూర్యడెస్క్: స్పందన ఫౌండేషన్ జిల్లా కమిటీ కొత్త కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నట్లు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జి.సురేంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన భారతీయుల సహకారంతో దేశంలోని నిరుపేదలకు నాలుగేళ్లుగా వైద్య, విద్యాలయ, రేషనాత, ఆశ్రయ ప్రాజెక్టుల ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు.

కొత్త కార్యవర్గం

స్పందన ఫౌండేషన్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా అమరావతి కృష్ణారెడ్డి, అధ్యక్షులుగా వలంధర్ భాస్కరరెడ్డి, ఉపాధ్యక్షులుగా గిరిజా కుమారి, వి.రంగారావు, వెంకయ్య, ప్రధాన కార్యదర్శిగా జి.సురేంద్ర బాబు, సహాయ కార్యదర్శులుగా వి.పవన్‌కుమార్, టీఆర్ శ్రీధర్, మహిళ కార్యదర్శిగా జయలక్ష్మి, జ్యోతిరామాక్షి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జయలక్ష్మి, నరేష్, రమణయ్య, సాంస్కృతిక కమిటీ కార్యదర్శిగా కళాంజలి శ్రీను, ఫైనాన్స్ అండ్ కో-ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శిగా బాలసుబ్రహ్మణ్యం, ప్రెస్‌కమిటీ కార్యదర్శిగా నరేంద్ర మరో ఐదు మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

కర్నాటక సీఎం యడ్యూరప్పకు ఘన స్వాగతం

కర్నాటక ముఖ్యమంత్రి యడ్యూరప్పకు స్వాగతం పలుకుతున్న నాయకులు

కావలి రూరల్, సూర్యడెస్క్:

ప్రశాంత జిల్లా నేపూరులోని రామదూత స్వామిని దర్శించుకోవడానికి ఆదివారం కర్నాటక ముఖ్యమంత్రి బీఎస్. యడ్యూరప్ప హెలికాప్టర్‌లో కావలికి వచ్చారు. అయనకు కావలి ఆర్డీఓ మల్లా వెంకటేశ్వర్లు, డీఎస్పీ రహీమ్, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అయన ఆదివారం ఉదయం కావలి మిడిస్కూలియం స్థలంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగారు. అయన వెంట కర్నాటక రాష్ట్ర రెవెన్యూ మంత్రి గాలిజనార్దన్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి వెంకటనారాయణ యాదవ్ కొంత మంది ముఖ్యులను అయనకు పరిచయం చేశారు.

అనంతరం అక్కడి నుంచి నేపూరులోని రామదూత స్వామి ఆశ్రమానికి వెళ్లారు. నేపూరు నుంచి తిరిగి వచ్చిన అయన కర్నాటక వెళ్తేందుకు మధ్యాహ్నం 1.30 గంటలకు హెలికాప్టర్ ఎక్కగా సాంకేతిక లోపంతో సుమారు 24 నిమిషాల పాటు హెలికాప్టర్ ఆగింది. దీంతో అధికారుల్లో కాస్త ఆందోళన వ్యక్తమైంది. తరువాత హెలికాప్టర్ బయలుదేరి వెళ్లింది. అంతకు ముందు యడ్యూరప్ప రాక సందర్భంగా మినీ స్టేడియం ఆవరణలోని హెలిప్యాడ్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మాతృభాషను ప్రేమించు

మాట్లాడుతున్న లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ చక్రపాణి

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గూడూరు, సూర్యడెస్క్ :

ప్రతి ఒక్కరూ మాతృభాషను ప్రేమించండి..అలాగే ఇంగ్లీషు భాషను కూడా నేర్చుకోవాలని రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎ.చక్రపాణి అన్నారు. ఆదిశంకర విద్యాసంస్థల 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతృభాషను ప్రేమించాలని, అలాగే ప్రస్తుత పరిస్థితులను బట్టి ఇంగ్లీషు భాష అవశ్యకత కూడా ఎంతో ఉందన్నారు. తేనెకన్న తియ్యదనం తెలుగుదందని, నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులను గౌరవించడం మన భారతీయ సంస్కృతని పేర్కొన్నారు. ఆ నాడు భక్తి అనే జ్యోతిని వెలిగించేవారు, ఈ నాడు విజ్ఞానమనే విద్యా జ్యోతిని వెలిగిస్తున్నారన్నారు. మంచి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నిరవు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ చారిత్రాత్మక విద్యాసంస్థలు పెట్టిన ఘనత నెల్లూరుకే దక్కిందన్నారు. నెల్లూరులోని కమ్మారిపేట పాఠశాలను గాంధీ ప్రారంభించారని అంత మంచి చరిత్ర ఆ పాఠశాలకు ఉందన్నారు.

భవిష్యత్తులో ఈ ప్రమాణాన్ని మరువకుటుంబంగా తీసుకెళ్లే సాధనం విద్యార్థుల మీదే ఉందన్నారు. అనంతరం కార్పొరేట్ల చైర్మన్ చతుర్వేది, రామనాథ్, జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ హేమచంద్రారెడ్డి, కళా నిధి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వంశీ పెంచలయ్య, అనిల్ కుమార్ యాదవ్, పిల్లూరు మిడ్డీటీసీ సభ్యురాలు లక్ష్మియాదవ్, కార్పొరేట్ జగదీష్, ఆర్డీఓ రామమూర్తి, డీఎస్పీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

వార్షికోత్సవం సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. జానపద నృత్యాలు, సినీ నృత్యాలు, భరతనాట్యం, దశావతారం నృత్య రూపకంలో విద్యార్థులు అలరించారు.

మరువలేని నేతలు వైఎస్సార్, ఎన్టీఆర్

బండుపాలెం, సూర్యడెస్క్:

ఎన్ని తరాలు మారినా రాష్ట్ర ప్రజలు గుర్తించుకొనే మహోన్నత నేతలు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ. రామారావు అని కోనేరు సుమాజ వర్గ కాలనీ సభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కార్యాలయంలో ఆదివారం జరిగిన అనర్హ రైతులు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వారి మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించిన నేతలు వైఎస్ ఆర్. ఎన్‌టీఆర్ మాత్రమేనన్నారు. రాష్ట్రం, సత్యాన్నమలంగా ఉండాలంటే రైతులు బాగుండాలని వారి అభివృద్ధికి పెద్ద పీట వేసిన నేతలు వైఎస్ ఆర్‌రెడ్డి మరియు ఎన్‌టీఆర్ మాత్రమేనని కొనియాడారు. రైతులకు మేలు చేకూరేందుకు పెద్ద ఎత్తున ప్రాజెక్టు నిర్మాణాలను చేపట్టి వారి సంక్షేమం వైపు అడుగులు వేసిన వ్యక్తి వైఎస్సేనన్నారు.

చెక్కు పంపిణీ చేస్తున్న ప్రసన్న కుమార్ రెడ్డి

చెక్కుల పంపిణీ

గతేడాది ప్రకృతి వైపరీత్యాలకు 50 శాతం నష్ట పోయిన 101 మంది అర్హత రైతులకు 56.14 హెక్టార్లకు గాను 13,45,780 రూపాయల నగదు చెక్కులను రైతులకు అందచేశారు. 50 శాతం కంటే తక్కువ చెక్కుపన్న అర్హత రైతులకు పరిహారం అందించేందుకు వ్యవసాయ శాఖ మంత్రితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషికి రీసుకెళ్లనట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసా రాధమ్మ, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ, రిటంజేవి, ఉద్యానవన శాఖ ఏడీ శ్రీనివాసులు, హెచ్‌ఓ ఆజాద్ అలీ, వెటర్నరీ డీలర్ జగదీశ్వరి, మాజీ మండలాధ్యక్షులు కైలాసం ఆదిశేషారెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.